ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# మన ప్రజాప్రతినిధి
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :307 సోమవారం ఆగష్టు 31 2026, పేజీలు - 4 వెల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# లాల్ లక్ష్మీపురం ప్రజలకు అండగా శీ నన్న....



●లాల్ లక్ష్మీపురంలో శీనన్న ప్రజా సమస్యలపై ముందడుగు..

●నిరుపేద కుటుంబాలకు భరోసా

●సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పింఛన్లు,రేషన్ కార్డుల కోసం ప్రత్యేక చొరవ.

●గ్రామాలలో కొత్త వారికి పింఛన్,రేషన్ కార్డు, ప్రజల సమస్యలు పరిష్కారం చేయడంలో ముందలంటున్నారు.

●అవసరమైన సందర్భాలలో సొంత ఖర్చులతో ప్రజలకు సహకరిస్తూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళుతున్నారు.

●గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పింఛన్లు, రేషన్ కార్డు తదితర సమస్యలపై కూడా తను దగ్గరుండి చేపించడం జరిగింది.

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:లాల్ లక్ష్మీపురం గ్రామ ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేస్తున్నారు ప్రజాప్రతినిధి పత్రిక, ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ చైర్మన్ గంజాయి శీనన్న గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన సందర్భాల్లో స్వయంగా చొరవ తీసుకుంటున్నారు.

## ▶సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందేలా..

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురం గ్రామవాసి పర్వతం ఇస్తారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందేలా శీనన్న ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దరఖాస్తు ప్రక్రియలో దగ్గరుండి సహకరించడంతో పాటు హైదరాబాద్‌కు తీసుకెళ్లి సంబంధిత ప్రక్రియను పూర్తి చేయించి చెక్కు అందజేశారు. దీంతో ఇస్తారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### పర్వతం ఇస్తారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందేలా ప్రత్యేక చొరవ



ఇస్తారి కుటుంబ సభ్యులు శీనన్న కు కృతజ్ఞతలు తెలిపారు.

## ▶పింఛన్లు రేషన్‌కార్డులపై దృష్టి

గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు పింఛన్లు, రేషన్ కార్డులు అందేలా తనవంతు కృషి చేస్తానని శీనన్న తెలిపారు. గత కొంతకాలంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడమే తన లక్ష్యమని అన్నారు. ప్రజల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించేందుకు ముందుంటానని స్పష్టం చేశారు.

## ▶సమస్య ఏదైనా అండగా ఉంటా

లాల్ లక్ష్మీపురం గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని శీనన్న కోరారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



## ▶"గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా"

లాల్ లక్ష్మీపురం గ్రామంలో ఏ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని శీనన్న కోరారు. నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పథకాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయడమే నా లక్ష్యం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.ప్రజా సమస్యలే తనకు ప్రధానమని, గ్రామ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. శీనన్న చేపడుతున్న ఈ కార్యక్రమాలు మండలంలో రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారుతున్నాయి.